నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శుక్రవారం | ఏప్రిల్ 26, 2024 | www.navatelangana.com

జేఈఈ మెయిన్స్‌లో కేఎల్ఎన్ విద్యార్థుల ప్రతిభ




నవతెలంగాణ-మిర్యాలగూడ

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించి విజయ కేతనం ఎగురవేశారు. వివిధ కేటగిరీలలో చంద్రమౌళీశ్వర రెడ్డి జాతీయ స్థాయిలో 271 ర్యాంకు, డి. వర్షిత్ సాయి 2811 ర్యాంకు, ఆర్. శ్రీరామ్ 3395 వ ర్యాంకు సాధించినట్లు కరస్పాండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. ఇంకా 20 మంది విద్యార్థులు అడ్వాన్స్ సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతోపాటు డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, పి ఎల్ ఎన్ రెడ్డి, హనుమంత రెడ్డి, చైతన్యలు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో పూజితకు ఉత్తమ ర్యాంక్




నవతెలంగాణ-పెద్దవూర

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో పెద్దవూర మండల కేంద్రానికి చెందిన నడ్డి ఆంజనేయులు, విజయ లక్ష్మి దంపతులు కుమార్తె పూజిత బైపీసీ విభాగంలో జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించింది. ఇంటర్ మీడియట్ నల్గొండలోని గీతాంజలి కళాశాలలో చదివారు. 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించారు. ప్రథమ, ద్వితీయ భాషలు మినహాయించి మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు, ప్రాక్టికల్స్ మార్కులు సాధించారు. దింతో మండల ప్రజలు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యం హర్షం వ్యకం చేస్తున్నారు.

పేదల పక్షాన పోరాడే సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ-మర్రిగూడ

పేద ప్రజల పక్షాన పోరాడే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. గురువారం మండలంలోని నిమ్మలగుట్ట దగ్గర ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు జరిగింది. గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్‌ను గెలిపించండి అని ఆయన కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు.మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి. ఎండ తీవ్రతలకు తట్టుకునే టెంట్లను మంచినీళ్ల తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలన్నారు. మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడే జహంగీర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి,మర్రి గూడెం మండలాల కార్యదర్శిలు ఏర్పుల యాదయ్య,నాంపల్లి చంద్రమౌళి, నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటీ శంకర్, రాములు, యాదమ్మ, మారమ్మ, ప్రమీల, సుధాకర్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా మేడే ఘనంగా నిర్వహించండి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా అన్ని యూనియన్లు కార్మిక వాడలలో ఎర్రజెండాలను ఆవిష్కరణలు చేసుకొని ప్రదర్శనలు నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చినపాకలక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని గురువారం దొడ్డి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 1886 మే 1న అమెరికా దేశంలోని లోని చికాగో నగరం హే మార్కెట్లో 8 గంటల పని విధానం కోసం లక్షలాదిమంది కార్మిక ప్రదర్శన పై పాలకవర్గం ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా జరిపిన దాడిలో మరణించిన వీరుల రక్తంలో నుండి పుట్టిన ఎర్రజెండా ఎనిమిది గంటల పని విధానం, అనేక కార్మిక హక్కులు సాధించబడ్డాయన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికవర్గ ఐక్యత సాధిస్తూ మతతత్వ విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు జిట్టా నగేష్,వంటెపాక వెంకటేశ్వర్లు, అద్దంకి నర్సింహ, సలివోజు సైదాచారి, తాడ్వాయి రాములు తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో వడ్డెరుల కులదైవం ఈదమ్మతల్లి గుడిని ర్మాణానికి చెన్నపాక శ్రీనివాస్ గురువారం రూ.51 వేలవి రాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకన్న, శిరస్సు రాములు, శిరస్సు ఇద్దయ్య, శిరస్సు హనుమయ్య, శిరస్సు అంజయ్య, వరికుప్పల ఎల్లయ్య, వరికుప్పల బుచ్చయ్య, బోదాసు శ్రీను, పల్లపు ప్రశాంత్, ఇరగదిండ్ల రాజు, నగేష్, మల్లేష్, మారయ్య, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని గురు వారం ర్యాలీ నిర్వహి ంచారు. వైద్యాధికారి రామకృష్ణ సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి

- ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-డిండి

మేడే ఉత్సవాలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం డిండి మండలంలోని సిపిఐ ప్రజాభవన్‌లో మే డే వాల్ పోస్టర్లను విడుదలచేసి మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న, 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించటం కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలని కోరారు. అమెరికా నగరంలో హే మార్కెట్లో 1886 మే 1న సమ్మె చేయాలని నిర్వహించి, ప్రపంచ కార్మికుల సమైక్య సోషలిస్ట్ మరియు కార్మిక సంఘాల సమ్మె హే మార్కెట్లో భారీ నిరసన ప్రదర్శన చేసి, ఎనిమిది గంటల పని దినంకై కదం తొక్కిన కార్మికులను పెట్టుబడిదారులు వారి గుండాలు, పోలీసుల తుపాకుల కాల్పుల్లో చనిపోయిన వారి రక్తంతో తడిసి ఎగిసిన ఎర్రజెండే మేడే అన్నారు. దశాబ్దాలుగా సాధించుకున్న కార్మిక 44 చట్టాలను 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా 4 కోడ్‌లను తెచ్చిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను,మధ్యాహ్న భోజన కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అందించాలన్నారు. ఆటో కార్మికులకు, హమాలి కార్మికులకు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బుశిపాక లింగమయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రామావత్ జోహర్‌లాల్, బాలరాజ్, జహంగీర్, గెలమ్మ, బాలమ్మ, లక్ష్మమ్మ, సాలమ్మ, లక్ష్మమ్మ మహేష్ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 27 మేడే సన్నాక సమావేశం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ మేడే సన్నహాక సమావేశం ఏప్రిల్ 27 శనివారం ఉదయం 9 గంటలకు దొడ్డి కొమురయ్యభవన్‌లో జరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య గురువారం తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యామ్నాయ సంస్కృతి ప్రజలలో విస్తృతంగా తీసుకపో వడానికి మే డే వారోత్సవాలు నిర్వహణ కార్యక్రమాలు చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మలవీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం హాజరవుతున్నారన్నారు. పట్టణంలోని అన్ని యూనియన్ల అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, కమిటీ సభ్యులు ప్రతి యూనియన్ నుండి 5 నుండి 10మంది తప్పకుండా హాజరుకావాలని ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు సమావేశం ముగుస్తుందన్నారు. అందరూ సమయం పాటించి 9 గంటలకు రావాలని కోరారు.

కేవీకేల ద్వారా రైతులకు లాభం



నవతెలంగాణ-త్రిపురారం

కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా స్వర్ణోత్సవాలను గురువారం కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కంప సాగర్ కృషిజ్ఞాన కేంద్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రాలు 50 ఏళ్లపూర్తి చేసుకున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రాల స్వర్ణోత్సవాలను నల్గొండ జిల్లా కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులతో కలిసి ప్రారంభించారు. సందర్భంగా స్వర్ణోత్సవ జ్యోతిని హైదరాబాద్ జోన్‌లో ఉన్న ఈ కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కు జ్యోతి ర్యాలిమొదలై దేశంలోని 731 కృషి విజ్ఞాన కేంద్రాల్లో ఈ జ్యోతి ర్యాలీని తిర గనుంది ఈరోజు రైతులతో కలిసి జ్యోతి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించి రైతులకు కృషి విజ్ఞాన కేంద్ర అందించే సేవలను వివరించారు. ఈ జ్యోతి ర్యాలీ ఏడాది పాటు దేశం మొత్తం తిరగనుంది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్తలు, చంద్ర శేఖర్, రాములమ్మ, సాయి, రైతులు బాబు, లక్పతి ,వెంకన్న, కంచి సోమయ్యా, భద్రయ్య పాల్గొన్నారు.

ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మారలేదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్

నవతెలంగాణ-పెద్దవూర

మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డిని విమర్శించే స్థాయి నోముల భగత్‌కు లేదని ఓడి పోవడంతో మతి బ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ అన్నారు. ఈనెల 22న బీఆర్ఎస్ రోడ్డు షోలో కర్నాటి లింగారెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జానారెడ్డి ఆశీస్సులతో పెద్దవూర మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన ఘనత కర్నాటి లింగారెడ్డికే దక్కిందని గుర్తు చేశారు. ఎక్కడ నుంచో వచ్చి మీ తండ్రి మరణానంతరం ఇక్కడ గెలిచి విమర్శలు చేయడం స్థాయిని మించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి కత్తి మహాలక్ష్మి ముత్యాల్ రెడ్డి, వూరే వెంకన్న, కర్నాటి మధు, నడ్డి ఆంజనేయులు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కిలారీ మురళీ కృష్ణ యాదవ్, కోట అంజి, బొడ్డు వెంకట్, నడ్డి లక్షమయ్య, మళ్ళీ ఖాఖార్జున్,రవి, సతీష్, సైదులు, చిన్ని, శంకర్, కోటి, సాయి, ల్గొన్నారు.

డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో సమ్మర్ క్యాంప్



నవతెలంగాణ-చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళా శాలలో సమ్మర్ క్యాంప్(వేసవి శిక్షణా తరగతులు) ప్రారం భమైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరిరెడ్డి గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా స్పోకెన్ఇంగ్లీష్, గేమ్స్అండ్ స్పోర్ట్స్, స్విమ్మింగ్ పూల్ విభాగాలలో అడ్మిషన్స్ జరుగుతున్నట్లు పేర్కొన్నారు. సమయం స్పోకెన్ ఇంగ్లీష్: ఉదయం 9.00-12.30 వరకు, స్పోర్ట్సుఅండ్ గేమ్స్: ఉ. 5.45 -8.30, సాయంత్రం 4.30-7 వరకు 9440950829కు సంప్రదిం చాలన్నారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని 19, 20 వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను పార్లమెంట్‌కు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అప్పుడే ప్రజాసమస్యలు పరిష్కారమవు తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ ఏరియా కార్యదర్శి సాకుంట్ల నర్సింహ,నాయకులు వంటెపాక కృష్ణ, ఏర్పుల రాజేశ్వర్, చెన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ, జి.లక్ష్మీ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులు కుందూరు రఘువీర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఐఎన్ టీయూసీ నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఏరగాని నాగన్నగౌడ్ కోరారు.నల్లగొండ జిల్లా చిట్యాలలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకొచ్చిన తర్వాత ఆర్టీసీ కార్పోరేషన్‌తో పాటు వివిధ ప్రభుత్వ కార్పోరేషన్లలో పనిచేసే కార్మికులకు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12వేలను ఎన్నికల కోడ్ అనంతరం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థులకు కార్మికులంతా మద్దతునిచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. సయ్యద్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కామాటి లింగయ్య, టీపీసీసీ నాయకుడు వనమాల రమేష్ నేత, చిట్యాల మున్సిపల్ ఓబీసీ ప్రెసిడెంట్ ఎడ్ల మహాలింగం, కందుల విజయ్‌కుమార్, గంగారపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీ వేదాంత' విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలోనల్లగొండ శ్రీ వేదాంత



జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు వన్నె తెచ్చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు వేంపల్ల శ్రావ్య 992,మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గుండెబోయిన మానస 975 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు దాసరి శ్రీ సిరి 459, అంకిత 458, ఎన్, శిరీష 455,సాధించారు. బైపీసీ విభాగంలో440 మార్కులకు జి. లక్ష్మీప్రసన్న 425, జి. రేణుక 405 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తోడ్పడిన అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్‌రావు గురువారం అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ






నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటర్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మిర్యాలగూడ మండలంలోని తుంగపాడులో ఉన్న మోడల్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి పట్టణంతో పాటు జిల్లా స్థాయి ర్యాంకు సాధించారు. మోడల్ స్కూల్‌కు చెందిన దుర్గాప్రసాద్ సెకండ్ ఇయర్ ఎంపీసీలో 946 మార్కులు రమ్యశ్రీ ఎంపీసీ సెకండియర్‌లో 911 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు బైపిసి సెకండియర్ లో అనిత 882 అంజలి 853 మార్కులు సాధించి పట్టణ స్థాయి ర్యాంకులు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాల దీటుగా మోడల్ స్కూళ్లలో నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమెతోపాటు అధ్యాపకులు అభినందించారు.



పేద ప్రజల పక్షాన పోరాడే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నవతెలంగాణ-నాంపల్లి

పేద ప్రజల పక్షాన పోరాడే భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఉపాధి హామీ కూలీలను కోరారు. గురువారం గురువారం నాంపల్లి మండలం లని స్వాములవారి లింగోటం గ్రామంలో ఆయన ఉపాధి హామీ కూలీలను కలిసి జహంగీర్ గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జాంగిర్ ను గెలిపించండి అని ఆయన కోరారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి ఎండ తీవ్రతలకు తట్టుకునే టెంట్లను మంచినీళ్ల తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలన్నారు. మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేదప్రజల పక్షాన నిలబడే జాహంగీర్ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటీ శంకర్, లక్ష్మయ్య, ముఖేష్, సైదులు, వెంకటయ్య, అలివేలు, పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన నకిరేకల్ విద్యార్థిని

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ఎస్టేట్ వ్యాపారి గుడుగుంట్ల శంకర్‌గౌడ్ కుమార్తె గుడుగుంట్ల ఉమారాణి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 987 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది.ఒకటి నుండి పదవ తరగతి వరకు పట్టణంలోని ఎస్ పి ఆర్ పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్ నారాయణ జూనియర్ కళాశాలలో అభ్యసించింది. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థిని ఉమారాణిని తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

గురుకుల టీచర్ పై చర్యలు తీసుకోవాలి

- ఆర్డీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసిన ఎంపిటిసి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ గురుకుల గిరిజన పాఠశాలలో పనిచేస్తున్న వ్యక్తి బిఆర్ఎస్ పార్టీ కండువతో విలేకరుల సమావేశంలో హాజరైనదనీ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ దిలావర్ పూర్ ఎంపీటీసీ బెజ్జం సైదులు (సాయి) గురువారం మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. దామరచర్ల మండలం, కొత్తపేట గ్రామపంచాయతీ చెందిన ధనావత్ ప్రకాష్ ప్రస్తుతం దామరచర్ల మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తూ ప్రభుత్వం నుండి వేతనం పొందుతున్నాడని పేర్కొన్నారు సదరు వ్యక్తి బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పార్టీ కండువాలతో మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో ఈనెల 18న జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ కండువా వేసుకొని సమావేశంలో మాట్లాడినారని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. దానికి సంబంధించిన ఫోటోలు వీడియోలు, ఆర్ డి ఓ కు అందజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నియామ, నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న వ్యక్తి పై తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

జేఈఈ మెయిన్స్-2లో 98.20 ర్యాంక్ సాధించిన గౌతమ్

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



మండలపరిధిలోని నెమ్మికల్ గ్రామానికి చెందిన జంగ జానయ్య అంజమ్మ ఏకైక కుమారుడు గౌతమ్ కుమార్ జేఈఈ మెయిన్స్ 2 లో 98.20 వ ర్యాంక్ సాధించాడు. గురువారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో గౌతమ్ కుమార్‌కు ర్యాంక్ వచ్చింది.ఆలిండియా ఓబీసీ స్థాయిలో 7651 వ ర్యాంక్ సాధించాడు.సూర్యాపేట పట్టణంలోని జయ కాలేజీలో ఇంటర్ మీడియట్ చదివిన గౌతమ్ కుమార్ పదో తరగతి కూడా అదే పాఠశాలలో చదివాడు. జనవరిలో జరిగిన జేఈఈ మెయిన్స్ 1 లో 97.36 వ ర్యాంక్ రాగా ఏప్రిల్ 8 న జరిగిన మెయిన్స్ పరీక్ష -2, లో 98.20 వ ర్యాంక్ సాధించాడు. ఉత్తమ ర్యాంక్ సాధించిన గౌతమ్ కుమార్ మరెన్నో విజయాలు సాధించాలని పలువురు అభినందించారు.

నేటి నుండి ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-మునగాల



రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని నేటి నుంచే ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌లను పంపిణీ చేయాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు తెలిపారు.గురువారం బీఎల్ఓలతో సమావేశం నిర్వ హించి స్లిప్‌లను అందించారు.స్లిప్‌ల పంపిణీ వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశామన్నారు.చిటీ పంపిణీలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు.ఓటర్లందరి స్లిప్‌లు అందించే విధంగా ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు.ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాధారెడ్డి,సూపర్వైజర్లు, పలువురు బీఎల్వోలు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలి
- 85 ఏండ్లు దాటిన వయోవృద్ధులు 354 మంది

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ సమావేశ మందిరం నందు లోక్‌సభ ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎస్పీ రాహూల్ హెగ్డే,అదనపు కలెక్టర్ సీహెచ్. ప్రియాంకతో కలిసి వివిధ రాజకీయ పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ బీఎల్ వోలు ఓటర్ స్లిప్పులను ప్రతి ఇంటికి పంపిణీ చేస్తున్నారని ఈనెల 28వ తేదీ వరకు స్లిప్పులు పంపిణీ చేస్తారని దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. 85 ఏండ్లు దాటిన వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగించడానికి అవకాశం ఉందని ఇంటి వద్ద నుంచి తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని హోం ఓటింగ్ కోసం 12 డి ఫాములు 6070 ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 354 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. హెూమ్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థికి ముందస్తు సమాచారం అందిస్తామని ఏజెంట్లు పీవోలు సమక్షంలో భద్రత మధ్య ఓటు హక్కు ఉద్యోగానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. హెూమ్ ఓటింగ్ చేసుకున్న వారి వివరాలను కూడా ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులకు తెలపాలని సూచించారు.పీడబ్ల్యూడీ ఓటర్స్ ఇప్పటివరకు 344 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. పి డబ్ల్యు డి ఓటర్స్ పోలింగ్ రోజు సౌకర్యాల కొరకు ముందుగా సాక్ష్యం యాప్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. నాలుగు నియోజకవర్గాలలో ఈవియం స్ట్రాంగ్ రూమ్స్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించవచ్చునని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లలో పోలింగ్‌కేంద్రాల లోపల బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ 100శాతం జరిగేందుకు కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారువ అలాగే నాలుగు నియోజకవర్గాలలో సంబంధించిన ఈవీఎం స్ట్రాంగ్ రూములలో కూడా గట్టి పోలీస్ బందోబస్తు 24ఐ7, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.అన్ని చెక్‌పోస్టులలో గట్టిగా ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 5 కోట్ల 68 లక్షల రూపాయలు సీజ్ చేశామన్నారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమాలకు లోబడి వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి వి అప్పారావు, ఎన్నికల సూపరిన్టెంట్ శ్రీనివాసరాజు,ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నుండి చకిలం రాజేశ్వరరావు,బీఆర్ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, సీపీఐ(ఎం) నుండి కోటగోపి, బీజేపీ నుండి ఆబిద్, బీఎస్పీ నుండి స్టాలిన్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



అడ్డగోలు హామీలొచ్చి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్

నవతెలంగాణ-చిలుకూరు

అమలు కానీ హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ కార్యకర్తలు అడుగడుగున నిలదీయాలన్నారు.వచ్చే పార్లమెంట్ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తెలంగాణ హక్కులను కాపాడాలన్నారు.నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.దీనికి కారణం కాంగ్రెస్‌పై వ్యతిరేకత మొదలవడమేనన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక సీఎం రేవంత్‌రెడ్డి డ్రామాలు మొదలు పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్,మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.జానిమియా, చిలుకూరు ఎంపీటీసీ బెల్లంకొండ రమణ నాగయ్య చిలుకూరు సొసైటీ అధ్యక్షులు అలసకాని జనార్దన్,మాజీ ఎంపీపీ కొండ అన్నపూర్ణ,మాజీ సర్పంచ్ కడియాల వెంకటేశ్వర్లు, మాజీ వైస్‌ఎంపీపీ కస్తూరి నర్సయ్య, గ్రంథాలయ చైర్మెన్ అంబాల వెంకటేశ్వర్లు,అక్కినపల్లి జానకిరామాచారి,వాసు, ఎం.నాగరాజు, తాళ్లూరి శ్రీను, కుర్ర అచ్చయ్య పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయం

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగంసుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యుడిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు.దేశంలో సంక్షేమపాలన కొనసాగాలన్నా, ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి యువ నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎన్నికలలో ఐక్యతతో చేసిన విధంగా రానున్న ఎంపీ ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల పని చేసి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

సామాన్య విద్యార్థుల నుంచి అసమాన్య ఫలితాలే..

శ్లోక ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ లక్ష్యం

- జేఈఈ మెయిన్స్ 2024లో అచ్యుతమ పర్సెంటేన్ సాధించిన శ్లోక అకాడమీ విద్యార్థులు
- శ్లోక ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ కరస్పాండెంట్ మారం వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సామాన్య విద్యార్థుల నుంచి అసమాన్య ఫలితాలు సాధించడమే లక్ష్యంగా శ్లోక ఐఐటీ అండ్ మెడికల్ అకాడమీ కృషి చేస్తుందని కళాశాల కరస్పాండెంట్ మారం వెంకటరెడ్డి తెలిపారు. గురువారం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో స్థానిక తన అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించగా వారిని అభినందించి ఆయన మాట్లాడారు.కళాశాలకు చెందిన పి.శంకర్ 99.38, డి.శివాని 99.03, ఎం.వరుణ్ 95.72, ఏ.యక్షేంద్ర, 94.40,సీహెచ్.వేణుగోపాల్, 90.06 పర్సెంటేల్ సాధించినట్లు తెలిపారు. తమ అకాడమీలో అత్యుత్తమ పర్సంటేల్ సాధించిన విద్యార్థుల్లో చాలామంది ప్రభుత్వ పాఠశాలల నుంచి వచ్చిన వారేనని పేర్కొన్నారు. వారిలోని ప్రతిభకు పదును పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేశామని, అందుకు నిదర్శనమే ఈ ఫలితాలన్నారు.వీరే కాకుండా కళాశాలకు చెందిన మరో పదిమంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడంతో పాటు అడ్వాన్స్‌కు అర్హత సాధించినట్లు వివరించారు.అత్యుత్తమ పర్సంటేల్ సాధించిన విద్యార్థులకు ఎంసెట్‌లో కూడా మంచి ర్యాంకు వస్తుందన్నారు.తల్లిదండ్రులు కార్పొరేట్ కళాశాలల మాయలో పడి స్థానిక కళాశాలల విలువను మర్చిపోతున్నారని తెలిపారు.కార్పొరేట్ కళాశాలలో వేల మంది విద్యార్థుల్లో ఏ ఒక్కరి పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టరని, చదివే వారిపైనే శ్రద్ధ పెడతారన్నారు.స్థానిక కళాశాలల్లో తక్కువ మంది విద్యార్థులు ఉండడంతో అందరిపైనా ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి స్థానిక కళాశాలలో తమ పిల్లలను చదివించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను, సహకరించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు.



బరాఖత్‌గూడెంలో చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-మునగాల

మండలంలోని బరాఖత్‌గూడెంలో గురువారం యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ డాక్టర్ నరాల రుక్మారావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.వాహనదారులు,ప్రయాణికులు,పాదాచారులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇలాంటి కేంద్రాల ఏర్పాటుకు దాతలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షులు ఓరుగంటి రవి, సామాజిక కార్యకర్త గంధంసైదులు, గ్రామ పెద్దలు కాలే సామిల్, కరుణాకర్, రెడ్డిపల్లి లక్ష్మణ్, ఇంజనీర్ శంకర్‌రావు, తంబిర శ్రీనివాసరావు, బోనాల శ్రీనివాస్,సల్ల గురవయ్య, ఎస్‌కె ఇమామ్ వలీ, యూసుఫ్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మునగాల



నేషనల్ హైవేపై వాహనాలు నిలుప కుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు సూచించారు.గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.65వ జాతీయ రహదారిపై వాహనాలు ఆపడంతో రోడ్డు ప్రమాదాలు అధికమౌతున్నాయని చెప్పారు.చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అన్ని రకాల వాహనదారులు విశ్రాంతి కోసం హైవేల పక్కన వాహనాలు నిలుపుతున్నారని చెప్పారు.ఫలితంగా మూడు రోజుల కింద మండలంలోని ముకుందాపురం వద్ద రోడ్డు పక్కనే ఆగి ఉన్న కంటైనర్ ఢీకొట్టడంతో విజయవాడకు చెందిన నవదంపతులు మృతి చెందారని గుర్తుచేశారు.రెండు రోజులైన గడవక ముందే గురువారం కోదాడ పరిధిలోని దుర్గాపురం వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని తవేరా కారు వెనకనుంచి ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు చనిపోయారని చెప్పారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు హైవేపై సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహించి ప్ర మాదాల నివారణకు చర్యలు తీసుకో వాలని చెప్పారు.ఈ ప్రమాదాల్లో చని పోయిన వారి కుటుంబాలకు తక్షణ స హాయం అందించి ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళా మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది.నేరేడుచర్ల ఎస్సై రవీంద్రనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్‌లో గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు గుర్తుతెలియని వాహనం ఢీకొని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన బొల్లెద్దు జానకమ్మ(50) మృతి చెందారు. మృతుని కుమారుడు సంపత్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని,దోమల వల్ల వచ్చే ఈ ప్రాణాంతక వ్యాధిపై అవగాహన కల్పించడమే దీని యొక్క లక్ష్యమని డాక్టర్ లింగమూర్తి అన్నారు. గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రావులపల్లి


అర్వపల్లిలో...

ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మలేరియాపై అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు మలేరియా జబ్బును హాని కలిగించే ఆడ అనాఫిలిస్ దోమలు మన ఇంటి పరిసరాల నీటి స్థావరాలలో పెరిగి రాత్రిపూట కుట్టడం వలన ఎక్కువగా ప్లాస్మోడియా ఫాల్సిపేరం, ప్లాస్మోడియం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం,రోజు విడిచిరోజు జ్వరం బారిన పడతారన్నారు.ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,ప్రతి వారానికి ఒకసారి పూలకుండీలలో టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. దోమతెరలు ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని తగు జాగ్రత్తలు పాటించాలని 2030 వరకు భారత్‌ను మలేరియా రహిత దేశంగా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సముద్రాల సూరి,పీహెచ్ఎన్ సైదమ్మ,ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మసీహ తబసుమ్,హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, యాదగిరి, చారి, ఏఎన్ఎం భారతి,జయమ్మ, నాగమణి, నాగలక్ష్మి, రూప, స్వాతి, కమల, శైలజ, ఉమ, అఫ్రిన్, మౌనిక,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో..

అర్వపల్లి : అంతర్జాతీయ మలేరియాడేను పురస్కరించుకుని ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ 'సమానత్వం ప్రపంచ కోసం మలేరియాతో పోరాటాన్ని ఉధృతం చేయాలి' అనే నినాదంతో మలేరియాను అరికట్టవచ్చన్నారు. దోమ తెరలు, ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030వరకు ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్ గౌతమి,వశ్రిత, వాణి, వీరయ్య ప్రసాద్, సైదమ్మ, సరస్వతి, జ్యోతి, నాగరాణి,శకుంతల, శ్వేత, గిరిజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోతె: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సీత, సూపర్వైజర్ శ్రీనివాస్,.కమలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు,ఆశాలు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా డే ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ సమానత్వ ప్రపంచ కోసం మలేరియాతో పోరాటాన్ని ఉధృతం చేయాలి అనే నినాదంతో మలేరియాను అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూప కుమారి, లలిత,నర్సింహారెడ్డి, విజయ్,శ్రీలత, తేజశ్వ,వెంకటమ్మ,ధనమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


మోతెలో...


తిరుమలగిరిలో...



ఎన్నికల్లో బీఎల్ఓల పాత్ర కీలకం

- ఆర్డీఓ వేణు మాధవరావు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఎన్నికల్లో బీల్ ఓ ల పాత్ర కీలకమని, ప్రతి ఓటర్‌కు ఓటర్ స్లిప్పు అందేలా బీఎల్వోలు పనిచేయాలని ఆర్డీఓ వేణు మాధవరావు అన్నారు.గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్ఓల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఎలోలు గ్రామస్థాయిలో కీలకంగా పనిచేయాలన్నారు.ప్రతి ఓటర్కు ఓటర్ స్లిప్ అందాలన్నారు.అంతకుముందు కలెక్టర్ బీఎల్ఓలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్‌కుమార్, కార్యాలయ సిబ్బంది,బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనను గద్దెదించడమే లక్ష్యం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మోడీ ప్రభుత్వ పాలనను గద్దె దించడమే సీపీఐ(ఎం) లక్ష్యం అని వ్యవసాయ కార్మిక సంఘం మహిళ రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రచారాన్ని పోరాటంగా మలుచుకొని కలిసి వచ్చే శక్తులను కలుపుకొని ప్రజాదరణతో ఎండి జహంగీర్ గెలుపునకు కృషి చేయాలన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, మండల కమిటీ సభ్యులు ముక్కెర్ల పున్నమ్మ, సల్లార్ కుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

టీడీపీ మండల అధ్యక్షునిగా బడుగు లక్ష్మయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షునిగా బడుగు లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శిగా వర్కాల వెంకటేశంగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషిచేస్తానని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలపై పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారగోని అశోక్‌గౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, యాట వెంకటేశం, పోలోజు గోవిందాచారి, పాశం రఘుపతి, నూనె వెంకటేశం, తడక కోటేశ్వర్, సుంకరి జంగయ్యగౌడ్, ముత్యాల పాపిరెడ్డి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, గోశిక పాండు, గుర్రం నర్సింహా, సిలివేరు రాజు, దేప నాగేశ్, బాలగోని వెంకటేశం, ప్రభాకర్ పాల్గొన్నారు.

బునాదిగాని కాలువను సాధించిన సీపీఐ(ఎం)ను గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా

నవతెలంగాణ-భువనగిరి



బునాది గాని కాలువను సాధించి రైతాంగానికి సాగునీరు అందించిన సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్ సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నందనము, నమాత్ పల్లి, తుక్కాపురం బొల్లెపల్లి, నాగిరెడ్డిపల్లితో పాటూ పలు గ్రామాలలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దున్నేవాడికి భూమి కావాలని, ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇళ్ల స్థలాలు కావాలని రైతుకు గిట్టుబాటు ధర కావాలని, వ్యవసాయ కూలీలకు కూలి రేట్లు పెరగాలని సమరశీలంగా ఉద్యమించి ప్రజలకు అండగా నిలిచిందని అలాంటి ఎర్రజెండా పార్టీకి పార్టీ అభ్యర్థికి ప్రజలు ఎన్నుకుంటే ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటారని తెలియజేశారు. ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాగు, సాగునీరు కోసం, విద్య, వైద్యం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా అభ్యర్థి జహంగీర్ గారి గెలిపించాలని నర్సింహ ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహా, కారేపల్లి సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, గిరిజన సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావు, సిపిఎం భువనగిరి మండల కమిటీ సభ్యులు ఎల్లంల వెంకటేష్, కొండాపురం యాదగిరి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్.పి.ఆర్. డి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, దానయ్య, శివ, పాల్గొన్నారు.



28న వరంగల్‌లో సమూహ సభ పోస్టర్ విడుదల

నవతెలంగాణ-భువనగిరి

లౌకిక విలువలు సాహిత్యం థీమ్‌తో వరంగల్‌లో ఏప్రిల్ 28న నిర్వహించనున్న సమూహ సభను విజయవంతం చేయాలని భువనగిరిలోని సమూహ మిత్రుల ఆధ్వర్యంలో పోస్టర్, కరపత్రం గురువారం భువనగిరి పట్టణంలోని ఎస్వీ హెూటల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు బట్టు రాంచంద్రయ్య కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. దేశంలో ఫాసిస్టు ప్రమాదం పెరిగిపోతున్నదని దానికి బాధ్యుడు మోదీ అని ఆయన అన్నారు. ఫాసిజాన్ని ఓడించటం కోసం వరంగల్‌లో నిర్వహిస్తున్న సమూహ సభను విజయవంతం చేయటానికి లౌకిక ప్రజాస్వామిక వాదులు తరలిరావాలని కోరారు. సామాజిక కార్యకర్త కోడారి వెంకటేశ్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తూ అన్నిరకాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరిస్తున్నాయని అన్నారు. సమూహ జిల్లా బాధ్యులు శేక్.హమీద్ పాశ మాట్లాడుతూ..దేశంలో నానాటికీ విజృంభిస్తున్న మతోన్మాద శక్తులు సమాజాన్ని విడదీసి ఓట్లుదండుకోవాలని చూస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డీటీఎఫ్ నేత సత్తయ్య మాట్లాడుతూ ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తూ పాఠ్యాంశాల్లో శాస్త్రీయ భావనలకు సమాధి కడుతున్న బిజెపి శక్తులను అడ్డుకోవాలని ప్రజలకు, మేధావులకు పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరన కార్యక్రమంలో టీపీఎఫ్ నాయకులు కాశపాక మహేశ్, న్యాయ వాది జిట్టా భాస్కర్ రెడ్డి, డీటీఎఫ్ నాయకులు సత్తయ్య, దయ్యాల బాలనర్సయ్య, సమూహ బాధ్యులు శ్రీనివాసా చార్యులు, సామ మల్లారెడ్డి, పాల్గొన్నారు.

గ్రామీణ యువతకు చక్కని అవకాశం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మండలంలోని జలాలపురంలోని స్వామి రామనందతీర్థ గ్రామీణ సంస్థలో కేంద్ర ప్రభుత్వం దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన డిడియు జీకే వై కింద ఉపాధి ఆదారిత పలు సాంకేతిక కోర్సులలో ఉచిత శిక్షణకు హనులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఆర్‌టిఆర్ఐ డైరెక్టర్ లక్ష్మి తెలిపారు. బ్యూటిషన్ రెండు నెలలు పదవ తరగతి పాస్ అర్హత కలిగిన అభ్యర్థులు 18 నుండి 30 సంవత్సరాల వయసు కలిగి ఉన్న గ్రామీణ ప్రాంత అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ జిరాక్స్ ఆధార్ కార్డు రేషన్ కార్డు పాస్ ఫోటో ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ హాస్టల్ భోజన వసతి కల్పించబడును. హైదరాబాద్ దిల్సుఖ్నగర్ హయత్ నగర్ నుండి 524 బస్సు సౌకర్యం కలదు. సర్టిఫికెట్లు, ఫోటోతో మే 1న సంస్థలో అందజేయాలన్నారు. మరింత సమాచారం కోసం 9133908000, 913390811, 9948466111 నంబర్లకు సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి





- పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరుగుదలకు కృషిచేయాలి
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విశాలభారతి పాఠశాలలో దోనూరి బుచ్చిరెడ్డి అధ్యక్షతన కందుల మల్లారెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల మల్లారెడ్డి–లక్ష్మీ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సభకు ముఖ్య అతిథిగా అలుగుబెల్లి నర్సిరెడ్డి హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోయి మనుగడ ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు సరైన విద్య అందుతుందన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా మహోన్నతమైన



దన్నారు. ఉపాధ్యాయునిగా మల్లారెడ్డి ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, వారి కృషి ఎంతో అభినందనీయమన్నారు. టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చావా రవి మాట్లాడుతూ ఉపాధ్యాయ టెట్ అర్హతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని, వేసవి సెలవుల్లోనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్యను కందుల మల్లారెడ్డి–లక్ష్మీ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మిర్యాల దామోదర్, మెతుకు సైదులు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, రాష్ట్రకమిటీ సభ్యులు ముక్కెర్ల యాదయ్య, జిల్లా కార్యదర్శులు బి.ముత్యాలు, కె.రవికుమార్, వలిగొండ మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.సైదారెడ్డి, పి.మహేశ్, ఉపాధ్యాయులు, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యలపై పోరాతున్న అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరిటౌన్

ప్రజాసమస్యలపై నిరంతరం పోరాతూ ప్రభుత్వాలను ఎండగడున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో జహంగీర్ పర్యటనను జయప్రదం చేయాలని కోరుతూ వార్డులలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వార్డులలో ప్రచారం చేస్తూ కార్నర్ మీటింగులు ఉంటాయని ఈ ప్రచారంలో ప్రజలు, విద్యావేత్తలు, మేధావులు, పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు. ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడుతూ ప్రభుత్వాలు నిండగడుతున్న కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపించాలని వారన్నారు. జిల్లా సమస్యల పైన అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ కు ఉన్నదని వారన్నారు. ప్రజలంతా సీపీఐ(ఎం)కు ఓటు వేసి జహంగీర్‌ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య కోమటిరెడ్డి చంద్రారెడ్డి వనం రాజు వల్దాస్ అంజయ్య కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.



మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు

నవతెలంగాణ-భువనగిరిటౌన్

ప్రపంచవ్యాప్తంగా మలేరియా నిర్మూలనకు అందరూ కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ వై పాపారావు అన్నారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జిల్లా ఆసుపత్రి నుండి మలేరియాపై అవగాహనా ర్యాలీని నిర్వహించామని తెలిపారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో మలేరియాపై అవగాహన సదస్సును నిర్వహించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు మరింత ఆరోగ్యవంతమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయాలని నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. 2030 నాటికి మలేరియా రహిత భారతదేశాన్ని నిర్మించాలని అన్నారు. దోమల పెరుగుదలను అరికట్టడం కోసము నీటి నిల్వలు ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా చూసుకోవాలని వారన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేగా పాటించాలని పిలుపునిచ్చారు. వ్యాధిపై అవగాహన కల్పించి మలేరియా నిర్మూలనకు అందరు కృషి చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, వైద్యాధికారి డాక్టర్ యామిని, ఏఎమ్ఓ ఎన్ మధుమోహన్ రావు, జి ఇస్తారు, మల్సన్ రెడ్డి, సాయి రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

జహంగీర్ పర్యటనను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్

నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు నిర్వహించే మండల పర్యటనను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలని అన్నారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్యా, వైద్యం, సాగు, త్రాగునీరు, కార్మిక, నిరుద్యోగ, తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి పోరాటాలే ఊపిరి గా విద్యార్థి ఉద్యమ నుండి యువజన, ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాలు పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఉదయం ఏడున్నర గంటల నుండి మక్తానంతరం, వెంకిర్యాల, రాఘవాపురం, బీబీనగర్, గ్రామాలలో అభ్యర్థి పర్యటిస్తాడని తెలియజేశారు.

ధాన్యం తూకంలో నిలువు దోపిడీ

- రైతులను దోచుకుంటున్న సోమేశ్వర రైస్‌మిల్ !
- రైతుసంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెదరావులపల్లి గ్రామం పరిధిలో ఉన్న సోమేశ్వర రైస్ మిల్లు యాజమాన్యం రైతుల నుండి బస్తాకి ఇవ్వాల్సిన ధాన్యం కంటే అదనంగా ధాన్యాన్ని తీసుకుంటున్నారని రైతు సంఘం మండల కార్యదర్శి కోటా రామచంద్ర రెడ్డి ఆరోపించారు. గురువారం రైతు సంఘం ఆధ్వర్యంలో గౌస్ కొండ పెదరావులపల్లి ఇంద్రియాల శివారెడ్డి గూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతు సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. పిఎసిఎస్ జూలూరు పరిధిలో పెద్ద రావులపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుండి ధాన్యాన్ని ఒక బస్తాకు ఇవ్వవలసిన దానికంటే అదనంగా ధాన్యం ఇస్తేనే దిగుమతి చేసుకుంటానని సోమేశ్వర రైస్ మిల్ యజమాన్యం అనడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. తరుగు పేరిట తీయడం రైతాంగం నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి ఇలాంటి సంఘటన జరగకుండా రైస్ మిల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునారావృతం అయితే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబం జైలుపాలు కాక తప్పదు

- నేనెవరినీ అడుక్కోను.. మీ ఆశీర్వాదంతో వచ్చేటప్పుడు అన్ని వస్తాయి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కుటుంబం అనేక పాపాలు చేసిందని, ఆయన కుటుంబం జైలు పాలు కాక తప్పదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ శాసనమండలి ఛైర్మన్ నేతి విద్యాసాగర్‌రావు లతోకలిసి రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం, బోగారం, వెల్లంకి, సిరిపురం గ్రామాలలో ప్రచారం నిర్వహించి రామన్నపేటలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి గడ్డపై మూడోసారి కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గత పదేళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు. రామన్నపేట పట్టణ నడిబొడ్డున నిలబడి చెబుతున్న రామన్నపేటలో పెండింగ్ లో ఉన్న కాలువలు అన్నిటిని పూర్తి చేసి సాకునీరు అందిస్తానని మాట ఇస్తున్న అని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని కేంద్రంలో అధికారంలోకి వస్తే తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకోవచ్చు అన్నారు. ఈ నియోజకవర్గంలో కొంతమంది గుంట నక్కలు మోసం చేశారని వారికి తగిన బుద్ధి చెప్పిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో రామన్నపేట మండలం నుంచి అత్యధిక మెజారిటీ రావాలని కోరారు. ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా మార్చుకునేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రామన్నపేట రైల్వే స్టేషన్ లో ప్రతి ఒక్క రైలు ఆగేవిధంగా పోరాడుతానన్నారు. అదేవిధంగా 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ రావు, దైద రవీందర్, ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ, జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్మోహన్, టిపిసిసి అధికార ప్రతినిధి కైలాష్ నేత, మేడి రవిచంద్ర, నకిరేకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, జునకల ప్రభాకర్, కూనూరు సాయికుమార్ గౌడ్, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, రేహన్, మాధురి జ్యోతి, పున్న రమేష్, అప్పం రామేశ్వరం, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, గాదే శోభారాణి, మోటే రమేష్, ఎండి అక్రమ్, జేల్లా వెంకటేష్, సాల్వేర్ లింగం, తదితర నాయకులు పాల్గొన్నారు.



చామల గెలుపునకు కృషిచేయాలి

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు ఐకమత్యంతో ఐక్యంగా పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చేపట్టినట్లయితే ప్రజలకు తగి న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా 200 మంది కార్యకర్తలు జనగామ ఉపేందర్ రెడ్డికి కార్పొరేషన్ పదవి ప్రభుత్వం కేటాయించాలని కోరుతూ తీర్మానం చేశారు. గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు, పార్టీ పక్షాన పని చేస్తున్నాడని కొనియాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, వార్డు కౌన్సిలర్ గుత్త సమంతా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కె సాగర్ రెడ్డి, నాయకులు ఎంఎస్ విజయకుమార్, టీజని భాస్కర్, ముదిగొండ శ్రీకాంతు, మల్లెల శ్రీకాంత్, పాము అనిత, ఐయిల లత, ప్రభు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల పరిధిలోని మానాయకుంట బ్రిడ్జి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా వస్తూ బలంగా ఢీకొని ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం ఉదయం 10 గంటల సమయంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం అడ్డగూడూరు మండలం చౌళ్ల రామారం గ్రామానికి చెందిన తురికిపాటి మత్యగిరి, మహేష్ నకిరేకల్ వెళు ండగా అడ్డగూడూరు మండలం ఆజింపేట గ్రామానికి చెందిన పండుగ సాయిలు, కన్నెబోయిన యాదగిరి వ్యవసాయ పనుల గురించి నకిరేకల్ వెళ్లి తిరిగి వస్తుండగా మానాయకుంట బ్రిడ్జి వద్ద రెండు బైకులు ఢీకొన్నాయి, ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి చౌళ్ల రామారంకు చెందిన మత్స్యగిరిని ప్రైవేట్ వాహనంలో నకిరేకల్‌కు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు, అజింపేట గ్రామానికి చెందిన సాయిలు, యాదగిరిని అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో స్థానికులు 100 నెంబర్ కు డయల్ చేయడంతో అడ్డగూడూర్ ఎస్ఐ నాగరాజు ఆదేశాల మేరకు పోలీస్ పెట్రోలింగ్ వాహనంలోనే అడ్డగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి క్షతగాత్రులను తరలించారు, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కొరకై సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించారు,

ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు సీపీఐ(ఎం)ను గెలిపించండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట



ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అధిక మేజారిటీతో గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య కోరారు. మండలంలోని కొమ్మాయిగూడం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్ గెలుపు కోసం ఉపాధి కార్మికులతో మాట్లాడారు. సీపీఐ(ఎం) చొరవతో ఉపాధి హామి చట్టాన్ని యుపిఎ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధిమార్గంగా ఉన్న పథకం యొక్క సాధనకు, పరిరక్షణకు సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ కూలీల పరిరక్షణ కోసం వారి సమస్యలు చట్ట సభల్లో వినిపించేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహాంగీర్‌ను గెలిపించాలన్నారు. కమ్యూనిస్టులు అనునిత్యం పేదల పక్షాన పోరాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కందుల హనుమంతు, కల్లూర నగేష్, గొరిగె సోములు, ఎర్ర సుమలత, శానగొండ వెంకటేశ్వర్లు, రవిందర్, నాగయ్య, కాటమయ్య, ఆమద ఆంజనేయులు, గంజి అశోక్, టి.మల్లయ్య, ఆకిటి మల్లేశం, శ్రీను, రాము, సోమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన రైతు బైర పాండుకు సంబంధించిన పాడి ఆవు గురువారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. సుమారు రూ.1.2 లక్షల విలువైన పాడి ఆవు మృతి చెందినట్లు బాధిత రైతు బైర పాండు తెలిపారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు కోరారు.

తనయుని గెలుపు కోరుతూ తండ్రి ప్రచారం

నవతెలంగాణ-వలిగొండరూరల్



మండలంలోని ఎం.తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ ఆయన తండ్రి చామల వాసుదేవ రెడ్డి మాజీ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి తో కలిసి గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి ఆయన తన కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బట్టు ఎల్లయ్య, పల్సం పాండరి, బట్టు రాజు, పల్సం రవి, గుండు జగన్మోహన్ రెడ్డి, గుండు వెంకటరెడ్డి, తుమ్మల మధుసూదన్ రెడ్డి, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, బత్తిని నగేష్, బట్టు అంజి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | ఏప్రిల్ 26,2024 | www.navatelangana.com

ఓటర్ స్లిప్స్ ప్రతి ఇంటికి అందాలి

- రోజువారీ నివేదికలు అందించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఎల్‌ఓలు ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్స్ అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు.గురువారం క్యాంప్ కార్యాలయం నుండి వెబెక్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్‌లో పనిచేయుచున్న బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓ) ఈ నెల 25 నుండి 28 వరకు ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని సూచించారు.ఎన్నికల సమయం దగ్గర పడుచున్నందున ఓటర్ స్లిప్స్ పంపిణీ వేగవంతం చేయాలని అలాగే మండల తహసీల్దార్లు, సెక్టార్ అధికారులు పర్యవేక్షణ చేసి రోజువారీ నివేదికలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ సూర్యాపేట వేణుమాధవ్, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ శ్రీనివాస్‌రావు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని నాతాళ్లగూడెంకు చెందిన కోరబోయిన కృష్ణ గురువారం మృతిచెందడంతో వారి కుటుంబానికి మండలంలోని పహిల్వాన్ పురంకు చెందిన ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఏర్పాటుచేసిన రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గురువారం ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబానికి అందజేశారు.



ఉపాధి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

- వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ-తిప్పర్తి



ఉపాధిహామీచట్టంలో పనిచేస్తున్న కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని లితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారిఐలయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని అంతయ్య గూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న మోడీ ప్రభుత్వం పదేండ్ల నుండి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కుదిస్తూ చట్టాన్ని నీరుగారిచే ప్రయత్నంలో భాగంగా చేసిన పనులకు వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఉపాధి హామీ చట్టం లేకుండా చేయడం కోసం అనేక మార్పులు తీసుకొచ్చిందన్నారు.కేంద్ర బడ్జెట్‌లో నిధులు తగ్గించడం మూలంగా ఉపాధి కార్మికులు చేసిన పనులకు పెద్దఎత్తున బకాయిలు పేరుకు పోయాయన్నారు.గతేడాదితో పాటు ఈ సంవత్సరం పని చేసిన కార్మికులకు, మూడునెలల బిల్లులు రాకపోవడం మూలంగా కూలీలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో యూపీఏ వన్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు.ఈ చట్టం నిలబడాలంటే తిరిగి పార్లమెంట్లో వామపక్ష ఎంపీల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉంది అందుకోసమే వ్యవసాయ కార్మికులంతా, మోడీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.పనిచేసే చోట నీడ నీరు ప్రైమరీ చికిత్స కోసం మెడికల్ కిట్టు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు అనుమతిస్తూ 18 94 జీవోను తీసుకురావడం జరిగింది కానీ పని చేసే చోట ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కల్పించడం లేదని పంచాయతీ కార్యదర్శుల మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఏప్రిల్ ఒకటి నుండి 300 రూపాయలు కూలి ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు రూ.100 నుండి రూ.50మించి కూలి రావటం లేదని కరువును తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని చట్టం వచ్చినాటి నుండి నేటి వరకు రెగ్యులర్‌గా పని చేస్తున్న కార్మికులకు కొలతలు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారంగా రోజు కూలి రూ.300 అమలు చేయాలని కోరారు. మోడీ పాలనలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెరగడం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని,ధరలు పెంచి పేదలపైన వారాలు మోపుతున్న బీజేపీని కచ్చితంగా ఓడించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, నాయకులు కన్నెబోయిన సైదులు సిరిగిరి అరుణమ్మ, కైనాపోయిన మల్లమ్మ, సిరిగిరి సుగుణమ్మ టి.శంకర్,యాదగిరిరెడ్డి, కన్నెబోయిన యాదమ్మ, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లతో చేనేత సంక్షోభం

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేశ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకపోవడానికి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో గత టీఆర్‌ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ అన్నారు. గురువారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో చేనేత కార్మికులలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. బీజేపీ గతంలో చేనేత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ చేనేత బోర్డుని, మహాత్మా గాంధీ గుణకర్ బీమా యోజన ఐసిఐసిఐ లాంబార్డు హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ హౌస్ కంవర్క్ షెడ్ ఇతర పథకాలని రద్దు చేసిందన్నారు. నేటి చేనేత పరిశ్రమ సంక్షోభానికి కారణమైన బీజేపీ నాయకులు మరియు భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ చేనేతకు బిజెపి భరోసా అంటూ చేనేత కార్మికులకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు దీనిని చేనేత కార్మికులు అర్థం చేసుకొని బిజెపికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. గతంలో రాష్ట్రంలో పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ బాలనగర్ లోఉన్న చేనేత సహకార సంఘాల భూమిని కార్మికుల ఆస్తులనుతాకట్టు పెట్టి అప్పు తీసుకువచ్చిచేనేత కార్మికులకు యారన్ సబ్సిడీ డబ్బులను కార్మికుల అకౌంట్లో వేసి మేము చేనేత కార్మికులని ఆదుకున్నామ గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన నాలుగు నెలలుగా చేనేత కార్మికుల మరియు పరిశ్రమని ఆదుకోవడం కోసం ఒక ప్రయత్నం కూడా చేయకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు. మాటల్లోనే చేనేతకు చేయూతనిస్తు ఆచరణలో మాత్రం చేనేతకు మరణ శాసనాలని రాస్తున్న బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి చేనేతను కాపాడుకోవాలని చేనేత కార్మికుల మరియు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నించి పోరాడి ప్రజలకి అందుబాటులో ఉండే పేదల పార్టీ సీపీఐ(ఎం) చేనేత కార్మికుల సమస్యల పైన ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలకి అందుబాటులో ఉంటున్నది అటువంటి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ గారిని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పట్టణ కార్యదర్శి కోడి బాల నరసింహ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్ర రెడ్డి మంచాల మధు పట్టణ కమిటీ నాయకులు అనిల్ రెడ్డి వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి

- ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణమని బంధువుల ఆందోళన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని నాతాళ్లగూడెంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాతాళ్లగూడెంకు చెందిన కోరబోయిన కృష్ణ(29) ప్రైవేటుగా ఉద్యోగం చేసుకుంటు హైదరాబాద్ లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం స్వగ్రామానికి చేరుకున్న ఇతను గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇంటి నిర్మాణం విషయంలో మానసిక వత్తిడి తట్టుకోలేక జీవితం మీద విరక్తి చెంది రైల్వే ట్రాక్ సమీపంలో గడ్డి మందుతాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. గడ్డి మందుతాగి అపస్మారక స్థితిలో పడి ఉన్న కృష్ణ స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం నిర్వహించారు. మెరుగైన వైద్యం నిమిత్తం హైదారాబాద్లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.

మృతుని కుటుంబానికి న్యాయం చేయాలి

మృతుడు కోరబోయిన కృష్ణ గడ్డి మందుతాగి అపస్మారక స్థాయిలో ఉండటంతో అతనిని స్థానిక రేణుక దేవి ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేశారని ఆసుపత్రిపై వైద్యులపై చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు గ్రామస్తులు నాతాళ్లగూడెం వద్ద రాస్తా రోకో నిర్వహించారు. వెంటనే పోలీసులు అక్కడకు వెళ్లి వారిని శాంతింపచేశారు.

రఘువీర్‌రెడ్డికి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దానిలో భాగంగానే రాష్ట్ర కమిటీ సూచన మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బాధ్యులు గురువారం నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కాంక్షిస్తూ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగిరాము కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలందరిపైన ఉందన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధం ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్. ఎండి జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు. చెన్నబోయిన నర్సమ్మ, మండల నాయకులు పద్మ కాశబోయిన ప్రసాద్, వల్లపుదాస్ నాగయ్య, నాయకులు కూరపాటి మహేష్, కాంగ్రెస్ నాయకులు. పొదిల శ్రీనివాస్, ఇరుగు మధు, తలకొప్పుల సైదులు, కందుల నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన రెండు తెలుగు రాష్ట్రాల మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కల్యాణమహోత్సవం సందర్భంగా నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల మహిళా ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు బుధవారం రాత్రితో ముగిశాయి.ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ టెక్నికల్ బోర్డ్ మెంబర్, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు నామ నరసింహ రావు మాట్లాడుతూ మొదటి బహుమతి విజయనగరం, ద్వితీయ బహుమతి శ్రీకాకుళం, తృతీయ బహుమతి నల్గొండ, చతుర్ధ బహుమతి ప్రకాశం జట్లు గెలుపొందాయి. దాదాపు పోటీలలో 8 జాతీయ జట్లు పాల్గొన్నాయి. మొట్టమొదటిసారి కని విని ఎరుగని రీతిలో, ఒక మారుమూల గ్రామంలో మ్యాట్ పై ఈ పోటీలు జరగటం గ్రామస్తులు ఆనందంగా ఆప్యాయతతో తిలకించారు ఇందుకు సహకరించిన గ్రామ పెద్దలకు, క్రీడాకారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మెన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఇర్ల సీతారాంరెడ్డి, చిట్టా రామిరెడ్డి, ఇర్ల నారపరెడ్డి, సింగిరెడ్డి సుమన్‌రెడ్డి, పొట్ట కిరణ్, కత్తి హరిప్రసాద్ , కమిటీ సభ్యులు మలిగిరెడ్డి సైదిరెడ్డి, ముడియాల నాగిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ధనమూర్తి, కుర్రి మట్టపల్లి, ఇర్ల భూపతిరెడ్డి, ఉయ్యాల వెంకన్న, నామ నారాయణరావు, పిడమర్తి దశరథ, జంగం రామారావు, పుల్లారావు, కాసాని శ్రీను,కుంటి గొర్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



పశువుల యాజమాన్యంపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలపరిధిలోని దూపహాడ్, అనంతారం గ్రామాల్లో రైతులకు వేసవిలో పశువుల యాజమాన్యం గురించి మండల పశు వైద్యాధికారి యర్రంశెట్టి కిరణ్‌కుమార్ గురువారం అవగాహన కల్పించారు. ఎండాకాలంలో పశువులను వదిలడం వలన రోడ్లపై ప్రమాదానికి గురికావడం,విద్యుత్ ప్రమాదాలకు గురికావడం, చెరువుల్లో, పాతబావుల్లో పడిపోవడం, తప్పిపోవడం వంటి సమస్యలు తలెత్తు తున్నా యన్నారు.రైతులు ఆర్థికంగా నష్టపోకుండా వుండాలంటే తమ పశువులను తామే సంరక్షించుకోవాలన్నారు.ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత మేతకు తీసుకువెళ్లడం వలన పశువులు వడదెబ్బకు గురి కాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.పశువులను రోజూ చల్లని నీటితో కడగడం, తాగడానికి విరివిగా నీటిని అందుబాటులో వుంచాలని, దాణాని తడిపి అందించాలని, లేత గడ్డి మేతగా వాడాలని సూచించారు. ప్రతి గ్రామంలోని నీటి తొట్టిని ఉపయోగంలోకి తీసుకవస్తున్నామని, నీటి తొట్టిలేని గ్రామాల్లో కొత్తవి కట్టడానికి ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు విజయ్, రాజేష్, వీఎల్‌ఓ శ్రీనివాసరెడ్డి, జేవీఓ స్వరూప్, గోపాలమిత్రలు సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మేడేను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మేడేను విజయవంతంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి రణపంగకృష్ణ కార్మికవర్గానికి విజ్ఞప్తి చేశారు.మండలకేంద్రంలో గురువారం పాత్రికేయులతో ఆయన మాట్లాడారు.8 గంటల పనివిధానాన్ని కాపాడుకుందామని, ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను మోడీ ప్రభుత్వం తెచ్చిందని అంతేకాకుండా వ్యవసాయాన్ని ధ్వంసం చేసి వ్యవసాయాన్ని కార్పొరేట్‌శక్తులకు కట్టబెట్టేందుకు తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేసేంతవరకు ఉద్యమించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్విప్ కార్యక్రమంలో బాగంగా ఏర్పాటుచేసిన ఓటు ఆవశ్యకత జిల్లా స్థాయి డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలలో బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంక తో కలిసి మాట్లాడారు.పార్లమెంట్ ఎన్నికలలో 95 శాతం ఓటర్ టర్నవుట్ ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని,వృద్ధులు,థర్డ్ జెండర్స్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వారిని అవగాహనపరిచి 100 శాతం ఓటు నమోదుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్విప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను అవగాహనపరిచేందుకు ఇప్పటితరం పిల్లలు 15 ఏండ్ల నుండే ఓటు ప్రాధాన్యత, ఓటర్లను చైతన్యం చేసే బాధ్యతను తీసుకున్నారన్నారు.ప్రతి ఒక్కరూ తమ పరిసరాలలోని స్నేహితులను,బంధువులను, తల్లిదండ్రులను తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తెలపాలన్నారు.తాత్కాలిక ప్రయోజనాలకు బహుమతులకు ప్రలోభాలకు ఆశించకుండా కులము, మతం అనే ఆలోచనకు తావు లేకుండా ఓటు వినియోగించుకోవాలని వారు తెలిపారు.ఈనెల 23వ తేదీన నిర్వహించిన డ్రాయింగ్ పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన మూడు విభాగాల నందు ప్రథమ ద్రుతీయ తృతీయ విజేతలకు నగదు పురస్కారాలను వారి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో స్విప్ నోడల్ ఆదికారి కే అశోక్, డి ఐ ఈ కృష్ణయ్య, విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కోదాడలో ట్రామాసెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

కోదాడలో ట్రామా సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా పట్టణంలో ట్రామా సెంటర్ ఏర్పాటు అత్యవసరమన్నారు.ఈ విషయాన్ని గతంలో పట్టణంలో వంద పడకల హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లినట్టు పేర్కొన్నారు.మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ట్రామాసెంటర్ మంజూరుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా జాతీయ రహదారి బైపాస్ సమీపంలో శ్రీరంగపురం స్టేజీవద్ద ఈరోజు తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 6గురు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సంతాపం, సానుభూతి తెలిపారు.రోడ్డు ప్రమాదంలో గాయ పడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను కోరారు.రెండు రోజుల కింద జరిగిన రోడ్డు ప్రమాదంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కుటుంబం భార్యా భర్తలు చనిపోవడం జరిగిందని ఆ ఘటన మరువక ముందే గురువారం ఈ ఘటన జరిగి ఆరుగురు మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు.



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్

తమ విద్యా సంస్థ ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజీని స్థాపించిన మొదటి సంవత్సరంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు పట్టణానికి చెందిన ఆ కళాశాల చైర్మెన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాలలో కాలేజీ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన సందర్భంగా గురువారం కాలజీలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో, పాల్గొని మాట్లాడారు. కోదాడ ప్రాంతంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంటర్ విద్యను అందించే లక్ష్యంతో తమ కాలేజీ ఏర్పాటు చేశామన్నారు.కార్పొరేట్ కళాశాలలో అనుభవం కలిగిన లెక్చరర్లతో విద్యాబోధన చేయిస్తున్నట్లు తెలిపారు.విద్యాపరంగా కోదాడలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి, కోదాడ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేలా తాము కాలేజీను స్థాపించామని, కాలేజీనిర్వహణలో పూర్తిగా నైతిక విలువలు పాటిస్తున్నట్లు తెలిపారు. తమపై నమ్మకముంచి తమ కాలేజ్ లో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు పట్టుదలతో చదివి ఇంటర్మీడియట్‌లో మంచిమార్కులు సాధించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్‌లో కూడా మంచి ఫలితాలు సాధిస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం ఐఐటీ మెయిన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ జీవీ,పలువురు లెక్చరర్ల, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్‌ల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నేటి నుండి అనగా ఈనెల 26 నుండి ఓటర్ ఇన్ఫర్మేషన్ సిపులను బీఎల్‌ఓల ద్వారా అన్ని మండలాల్లో పంపిణీ చేయడం జరుగుతుందని ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు అసెంబ్లీ సెగ్మెంట్ లోని బిఎల్వోలు ఓటర్లకు సమాచార స్లిప్పులను పంపిణీ చేస్తారని ఓటరు సమాచార స్లిప్పులను బీఎల్‌ఓలు మాత్రమే పంపిణీ చేయాలన్నారు.ఈ స్లిప్పులను ఇంటిలోని వారికి మాత్రమే ఇవ్వాలన్నారు.ఓటర్ స్లిప్పులతో పాటు ఆధార్‌కార్డు,పాన్‌కార్డు,పాస్ బుక్ లాంటి గుర్తింపు కార్డులను తీసుకొస్తేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ సమయంలో తమ వద్ద ఉన్న ఓటర్ లిస్టులో సంబంధిత వ్యక్తి యొక్క సంతకం లేదా వేలి ముద్ర తీసుకోవారన్నారు.మిగిలిపోయిన ఓటర్‌స్లిప్పులను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్‌స్టేషన్ల వారీగా తహసీల్దార్‌కు ఇవ్వాలన్నారు.సెక్టార్ ఆఫీసర్ ప్రతిరోజు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి తగి న సలహాలు,సూచనలు ఇవ్వాలన్నారు.

27న జరిగే ర్యాలీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈ నెల 27 నతిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో జరిగే కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీని విజయవంతం చేయాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు కోరారు. గురువారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఆయన మాట్లాడారు . వచ్చే నెలలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. మండల,మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు అన్ని గ్రామ శాఖల అధ్యక్షులకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో కార్యక్రమానికి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వై.నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రాజయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, వైస్‌ఎంపీపీ సుంకరి జనార్ధన్, దుంపల కృష్ణారెడ్డి, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్. మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్,దాచేపల్లి వెంకన్న, వై.నవీన్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శుక్రవారం | ఏప్రిల్ 26. 2024 | www.navatelangana.com

నకిరేకల్‌లో మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి నకిరేకల్ పట్టణంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, టీపీసీసీ మేనిఫెస్టో సభ్యులు చామల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. హైదరాబాదు నుండి ఖమ్మం వెళ్తున్న మంత్రి పొంగులేటి నకిరేకల్ బైపాస్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటికి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అంతా ఐక్యంగా పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు సూచించారు. ఘన స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ నాయకులు లింగాల వెంకన్న, సకినాల రవి, కందాల భిక్షంరెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, వ్యాసారపు వెంకన్న, చెవుగోని శ్రీను తదితరులు ఉన్నారు.

'మాదిగల సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాదిగల సమస్యలపై గ్రామగ్రామాన ఐక్యంగా ఉద్యమించాలని టీఎస్ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు గ్యార నరేష్ అన్నారు. ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యార నరేష్ మాట్లాడుతూ మాదిగలు విద్యా, ఉపాధి ఆర్థిక రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన మాదిగల మరియు ఉపకులాలు బ్రతుకులు మారడం లేదని ఏ ప్రభుత్వం అయిన మదిగలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాష్ట్ర నాయకులు మీసాల ఉప్పలయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు ముక రవి ప్రకాష్, ఆలేరు మండల అధ్యక్షుడు అందే సుధాకర్,గుండల మండల అధ్యక్షుడు నత్తి కృష్ణ, యాదగిరి గుట్ట మండల అధ్యక్షుడు ఎర్ర విజయ్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మందుల పర్శరాములు, రాజపేట మండల అధ్యక్షుడు గొల్లూరి ప్రభాకర్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు బోడా నరేష్, సీనియర్ నాయకులు పెరుమండ్ల స్వామి, నాయకులు ర్యగాల విజయ్, కొంపల్లి సందీప్, ముద్దేపాక దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్‌షో.. గులాబీమయమైన భువనగిరి

భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ కేసీఆర్ రోడ్‌షో

నవతెలంగాణ-భువనగిరిటౌన్





భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు భువనగిరిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. దీంతో భువనగిరి ఒక్కసారిగా గులాబీమయమైంది. కేసీఆర్ రోడ్ షోకు వస్తున్న తరుణంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణమంతా గులాబీ జెండాలతో, తోరణాలతో, కార్యకర్తలు అందరూ గులాబీ పగిడీలు పెట్టుకుని గులాబీమయం చేశారు. కేసీఆర్ రోడ్ షో కార్యక్రమం 6 గంటలకు ఉన్న కార్యక్రమానికి ప్రజానీకం రాకపోవడంతో స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న వివేరాహోటల్లో వేచి ఉన్నారు.. భువనగిరి పట్టణ కేంద్రానికి చేరుకోగానే పూల వర్షాన్ని కురిపిస్తూ కేసీఆర్ రథం ముందుకు వెళ్లారు. 7:36 నిమిషములకు రోడ్ షో వేదిక వద్దకు వచ్చారు. అనంతరం కేసీఆర్ 40 నిమిషాలు మాట్లాడారు. ఈ రోడ్ షోకు 45,000 మంది వస్తారని అంచనా వేసినప్పటికీ తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఈ రోడ్ షోలో డప్పుల కళాకారుల ఆటపాట, ఒగ్గుడోళ్ళ విన్యాసాలు, గుస్సాడీ కళాకారుల నృత్యాలు, మహిళా కోలాటం ఆటలు వేదిక వద్ద అందరిని ఆకట్టుకున్నాయి. కేసీఆర్ మాటల వర్షాన్ని కురిపించారు. వారి మాటలతో కార్యకర్తల్లో జోష్ నింపారు. పార్కింగ్ సంబంధించిన విషయంలో అధికారుల సమన్వయ లోపంతో బస్టాండ్ లోనే రోడ్ షోకి వచ్చిన వాహనాలను బస్టాండ్ లోనే పార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి రైతు సమన్వయ మాజీ జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోతు కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు జనగాం పాండు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఓటర్లను రాజకీయ కూలీలుగా మారుస్తున్న కాంగ్రెస్

- **సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రస్తుత ఎన్నికలలో ఓటర్లను కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ కూలీలుగా మారుస్తున్నాయని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. ఆలేరు పట్టణంలో గురువారం సీపీఐ(ఎం) మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను కులాల పేరుతో, మతాల పేరుతో విభజిస్తూ బీజేపీ కేంద్రంలో పాలన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ ఏమీ కాదని అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఎన్నికలలో కోట్ల రూపాయల కుమ్మరించి, కులాల్ని మతాల్ని వాడుకొని రాజకీయ లబ్ది పొందేందుకు చూస్తుందన్నారు. ఎన్నికలలో సాదాసీదాగా డబ్బు లేకుండా పోటీ చేయాలన్నారు. అమాయక ప్రజలను డబ్బులకు, మాద్యానికి బానిసలు చేస్తూ, మభ్యపెట్టి మాయ చేస్తున్నారన్నారు. భువనగిరి పార్లమెంటు చరిత్రలో మూడుసార్లు ఎన్నికలు జరగగా, 2 సార్లు కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్నికయ్యారని, ఆలేర్ రెవిన్యూ డివిజన్, గంద మల్ల రిజర్వాయర్, ఆలేరు వంద పడకల ఆసుపత్రి ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. బీజేపీలో నిలబడ్డాయన, బీఆర్ఎస్ నుండి వచ్చి, పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి చేసినది ఏందన్నారు. గీతా కార్మికులను పట్టించుకోలేదన్నారు. కల్లు గీత పారిశ్రామిక కార్మికులకు మద్దతు తెలుపలేదని, మందలించలేదని చెప్పారు. కుల మతాల పేరుతో ఓట్లు అడగడానికి వస్తున్నారని నిలదీశారు. బీఆర్ఎస్ నుండి నిలబడ్డ వ్యక్తి కాంగ్రెస్‌లో ఉన్నాడని, డబ్బు మద్యం పట్టుకొని జనంలోకి వస్తున్నాడని చెప్పారు. కమ్యూనిస్టును డబ్బు తప్ప అన్ని అర్హతలు ఉన్నాయని చెప్పారు. 35 సంవత్సరాలుగా ప్రజల కొరకు



ఎనలేని త్యాగాలు చేశామని గుర్తు చేశారు. ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదించి, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. అవకాశవాదులను ఓడించాలని నినాదాలు చేశారు. పట్టణ కార్యదర్శి ఏక్బాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల, పట్టణ కార్యదర్శిలు ధూపటి వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, గనగాని మల్లేష్, తాళ్లపల్లి గణేష్, మొరిగాడి మహేష్, జూకంటి పౌల్, ఉస్మాన్ షరీఫ్, నరసింహ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, మొరిగాడి అశోక్, మొరిగాడు ఆంజనేయులు, మురిగాడి రాజు, మొరిగాడి లక్ష్మణ్, చెన్న రాజేష్, మహేష్, బొమ్మ కంటి బాలరాజు, ఎండి అమీర్, రాజు, నాగరాజు, ఆవాజ్ నాయకులు మతిన్, కలీల్, అఖిల్, ఓఎఫ్ఐ నాయకులు మొరిగాడి మౌర్య, గాడి పెళ్లి ప్రశాంత్, మద్దల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో విస్తృత ప్రచారం..

రానున్న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు, ప్రజలే ఓటు ద్వారా తాగిన బుద్ధి చెబుతారని సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. మండలంలోని పటేల్ గూడెం, శ్రీనివాసపురం, గుండ్ల గూడెం, తూర్పు గూడెం, గోలనుకొండ, శర్బనాపురం గ్రామాలలో గురువారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని సాగు, త్రాగునీరు కొరకు గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గంలో విద్యా, వైద్య సంస్థలు నెలకొల్పాలని కోరారు. ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏఇమ్స్‌లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరాటాల నిర్వహించిన సంగతి గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి పార్లమెంటు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, ఈశ్వర రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి దుపటి వెంకటేష్,మండల కమిటీ సభ్యులు నల్లమస తులసయ్య,సుదగాని సత్యరాజయ్య, జుకంటి పౌలు, పిక్క గణేష్,సంఘీ రాజు, బుగ్గా నవీన్, దాసి శంకర్,నిడిగొండ వాలి, చౌడబోయిన యాదగిరి, అందే అంజయ్య, ఉపేంద్ర,తిగల వెంకటేష్, బోడ భాగ్య, హనుమంతు, మేకల బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

నారిశక్తి ఆధ్వర్యంలో సామూహిక పారాయణాలు

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నారిశక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహికంగా హరే రామ నామ జపం, హనుమాన్ చాలీసా పారాయణాలు నిర్వహించారు. హనుమాన్ స్వామివారి ముందు ప్రత్యేక ఆకృతిలో దీపాలను వెలిగించిన నారిశక్తి మహిళలు సామూహికంగా పారాయణాలు చేశారు. అనంతరం ఆలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేకంగా హారతి అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. చేశారు. ఈ కార్యక్రమంలో కటకం ప్రణవి, బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక భాగ్యలక్ష్మి, రాపాక వైష్ణవి, బుడమ అనసూయ, చామకూర అరుణ, బోగలత, బిర్రు అమృత, ఎర్ర గోకులం అంజలి, ఉప్పల స్వప్న, ఉప్పల మనస్విని తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తరపున పోరాడాలంటే జహంగీర్‌ను గెలిపించండి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య**

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ (ఎం) భువనగిరి పార్లమెంట్‌అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉపాధికూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ 35 సంవత్సరాల నుండి ప్రజల కోసం, ప్రజల మధ్యన ఉండి ప్రజల సమస్యల కోసం పోరాడుతున్న మచ్చలేని నిస్వార్థపరుడని కొనియాడారు. ఎంపీ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని క్రమ క్రమంగా తగ్గిస్తూ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.బడ్జెట్‌లో



కేటాయిస్తున్న అరకొర నిధులు పాత బకాయిలకే సరిపోతున్నాయన్నారు. అనంతరం ఉపాధిహామీ పనుల వద్ద ఉండవలసిన కనీస సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని డిమాండ్లను నకిరేకల్ ఎంపీడీవో, ఏపీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, శాఖ కార్యదర్శి శేఖర్, పార్టీ కార్యకర్తలు పరమప్ప తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)కు ఐద్వా సంపూర్ణ మద్దతు



- **ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిపాలడుగు ప్రభావతి**

నవతెలంగాన-చిట్యాలటౌన్

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌కు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మద్దతు తెలియజేసినట్టు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు.చిట్యాల మండల కేంద్రంలో గురువారం ఐద్వా మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ కమ్యూనిస్టులు పేదల పక్షాన ఎర్రజెండా నాయకత్వాన అనేక ఉద్యమాలు నిర్వహించారని పోరాట ఫలితంగానే తెలంగాణలో భూముల పంపకం జరిగిందని వెట్టిచాకిరి విముక్తి అయ్యిందన్నారు.మహిళలకు రక్షణ కల్పించబడిందన్నారు.అలాంటి వారసత్వం కలిగిన జహంగీర్‌ను గెలిపించినట్టయితే నిరంతరం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తారన్నారు.పార్లమెంట్‌లో మహిళలకు అనుకూలమైన చట్టాల రూపకల్పనకు కృషి చేస్తారన్నారు.మహిళలపై మోడీ ప్రభుత్వ హాయంలో నిరంతరం దాడులు జరుగుతున్నాయని అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, జిల్లా కమిటీ సభ్యురాలు కృష్ణవేణి ,అండాలు, ధనమ్మ, వీరమల్ల కేదార్ ,అమ్మ బండారు విజయలక్ష్మి, జానకమ్మ ,నాగమణి, వరలక్ష్మి, ఎస్.చంద్రకళ, హేమలత, ఎల్లమ్మ ,అలివేలు, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి చేరికలు

- **పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి, వేముల, చామల**

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని వెల్లంకి, సిరిపురం, నిదానపల్లి, ఇంద్రపాలనగరం, రామన్నపేట, బాచుప్పల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక పిఎసిఎస్ చైర్మెన్ నంద్యాల బిక్షం రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, బాచుప్పల మాజీ సర్పంచ్ లు బొక్క పురుషోత్తం రెడ్డి కృష్ణవేణి, తుమ్మలగూడెం మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్ధమ్మ యాదయ్య, మాజీ టెలికం బోర్డ్ సభ్యులు గోదాసు శ్రీమన్నారాయణ, నిదానపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వర్కల మొగలయ్య, మాజీ మల్లన్న గుట్ట చైర్మన్‌లు దయ్యాల బిక్షమయ్య, కొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నారపాక లక్ష్మణ్, కరేకంటి శ్రీశైలం, పోచబోయిన నరసింహ, దేప భాస్కర్‌రెడ్డి, వెంకటేశంలకు ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వెల్లంకి నుండి 70 మంది, నిధాన్ పల్లి నుండి 40 మంది, సిరిపురం నుండి 30 మంది, ఇంద్రపాలనగరం నుండి 50 మంది పార్టీలో చేరినట్లు పార్టీ మండల అధ్యక్షులు మల్లారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, పున్న జగన్మోహన్, మాజీ సర్పంచ్ లు గుత్తా నరసింహారెడ్డి, కొండ బుచ్చిబాబు, పెద్దలు, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి తదితరులున్నారు.

27న జహంగీర్ పర్యటన విజయవంతం చేయాలి

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి**

నవతెలంగాణ-చిట్యాలటౌన్



ఈనెల 27వ తేదీ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ పర్యటనను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణజ్యోతి పిలుపునిచ్చారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా గురువారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజా సమస్యలు తెలిసిన ఏకైక అభ్యర్థి జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.పిలాయిపల్లి ,ధర్మారెడ్డిపల్లి కాల్వ కోసం అనేక పోరాటాలు నిర్వహించిన, మూసీని ప్రక్షాళన చేసి గోదావరి జలాలతో నింపాలని ,పాదయాత్ర నిర్వహించిన జహంగీర్‌ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మాజీ ఎంపీటీసీ దేశబోయిన సరస్వతి, గ్రామ కార్యదర్శి పంది నరేష్,నాయకులు ఆరూరి సాంబయ్య,దేశబోయిననర్సింహ, ఆరూరి నర్సింహ, నాగమణి, వసంత, లక్ష్మీ చంద్రకళ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్

నవతెలంగాణ-నలగొండ కలెక్టరేట్



పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ (2010) ఐఏఎస్ బ్యాచ్ అధికారి గురువారం జిల్లాకు వచ్చారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తన చాంబర్‌లో పుష్పగుచ్ఛం అందజేసి సాధారణ పరిశీలకులకు స్వాగతం పలికారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ లోక సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలోనే ఉండి ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్, నల్గొండ లోక సభ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారితో కలిసి రిటర్నింగ్ అధికారి గదిలో లోకసభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లాకు నియమితులైన పోలీస్ పరిశీలకులు అమోఘ్ జీవన్ శంకర్, ఐపిఎస్ (2011) బ్యాచ్ అధికారికి జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.అనంతరం వీరు లోకసభ ఎన్నికల నిర్వహణపై చర్చించారు. కలెక్టర్‌తో పాటు ఎస్పీ చందన దీప్తి కూడా సాధారణ పరిశీలకుల కు పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- **డాక్టర్ కృష్ణ మోహన్ రెడ్డి**

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమాజంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, అప్రమత్తతతో వివిధ రకాల వ్యాధులను దూరంగా ఉంచవచ్చునని హైదరాబాద్ మలక్పేట యశోద ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ జి కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్వీ గార్డెన్ ఫంక్షన్ హాల్లో న్యూమోనియా వ్యాధిగ్రస్తులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు పలు సూచనలు చేశారు. బ్రోకో న్యూమోనియా వైరస్ బ్యాక్టీరియా ఫంగస్ వంటి క్రిముల వాళ్ళని ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకి న్యూమోనియా వ్యాధి ప్రబలతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ వ్యాధి ధూమపానం వలన అతి చల్లని పదార్థాలు తీసుకోవడం వలన కాలుష్యం బారిన పడటం వలన సోకుతుందని తెలిపారు. మానవ శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గటం వల్ల కూడా ఈ వ్యాధి సోకుతుందని దీనిని అధిగమించేందుకు సంవత్సరానికి ఒకసారి ఇన్ఫు ఎంజా వ్యాక్సిన్ ను తీసుకోవాలని సూచించారు వరుసగా రెండు సంవత్సరాలు ఈ వ్యాక్సిన్ తీసుకుంటే వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. ప్రస్తుతం అన్ని రకాల జబ్బులకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని ఎక్కువ శాతం మందికి ఈ విషయం తెలియక రోగాల బారిన పడుతున్నారని వివరించారు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పరిశుభ్రతతో ఉండటం పుష్టికరమైన ఆహారం తీసుకోవడం వలన వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని వివరించారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు గిరిప్రసాద్ బాలాజీ నాయక్ ఆసుపత్రి డైరెక్టర్ గోరు కంటి పవన్ యూనిట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి అధికారులు శ్రీనివాస్ వాసు కిరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మున్సిపల్ చైర్మెన్‌వి అవకాశవాద రాజకీయాలు

- **విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు**

నవతెలంగాణ-మిర్యాలగూడ



అవకాశవాద రాజకీయాలు మున్సిపల్ చైర్మన్ భార్గవ్ చేస్తున్నారని, అధికారిక కార్యక్రమాలకు అనేకసార్లు ఆహ్వానించినా కావాలని భాస్కర్ రావుపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఆరోపించారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగార్జున చారి, బాసాని గిరి, భీమ్లా నాయక్, జానీ, ఐల వెంకన్న, సాధినేని శ్రీనివాసరావు, ఇస్మాయిల్ (చోటు) చిట్టిపోలు వెంకటేశ్వర్లు, దినేష్ గయాస్, అంజన్ రాజు, విష్ణులు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడిగా ఉన్న తిరునగరు భార్గవ్ కేసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి ప్రణాళిక రూపొందించడానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పలుసార్లు ఫోన్ ద్వారా సంప్రదించారని, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఫోన్ ద్వారా ఆహ్వానించడం జరిగిందన్న విషయం వాస్తవం కాదా.. అని లు ప్రశ్నించారు. పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్ హిస్టరీ నే రుజువు అన్నారు. కెసిఆర్ రోడ్ షోకు వచ్చిన జనాధారణ చూసి ఓర్వలేక ఇటువంటి అవకాశవాద ప్రచారాలు చేస్తున్నారన్నారు. నువ్వు పార్టీ మారుతావు అన్నది వాస్తవం కాదా..? వాస్తవం కాకపోతే నువ్వు, మీ అనుచరులు పలుమార్లు జానారెడ్డి ఇంటి వద్ద పడి గాపులు కాస్తున్న విషయం వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. అధికారం కోసం పార్టీలు మారుతూన్న నువ్వు అసత్య ప్రచారాలు చేయడం మాను కోవాలన్నారు. మాజీ శాసనసభ్యులు నలమోతు భాస్కర్ రావు ఎవరికి ప్రాధాన్యత ఇచ్చినారో తెలుసుకొని, ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టకు కలసి రావలసిందిగా కోరారు. ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.